PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 162 | 18 శుక్రవారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# మట్టిలో మాణిక్యాలు,,,






**రాష్ట్ర జట్టుకు ఎంపికైన కడప జిల్లా సాఫ్టాల్ ఆణిముత్యాలు,,,**

ఏపీ బ్యూరో, (ప్రజా సీమ);

క్రీడలపై ఇష్టం, తల్లిదండ్రుల కష్టం, క్రీడలలో మట్టిలో మాణిక్యాలను చూడాలంటే ఖచ్చితంగా వారి కష్టం, సాధన ప్రతి ఒక్కరికి చూపించాలంటే క్రీడాకారుల కష్టానికి వారికి రాష్ట్ర స్థాయిలో జాతీయస్థాయిలో స్థానం లభిస్తేనే ఎవరికైనా భవిష్యత్తుపై భరోసా లభిస్తుంది. ఇలాంటి సంఘటనే సబ్ జూనియర్ సాఫ్టాల్ క్రీడాకారులకు లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తరపున ఇప్పటికే అండర్ 15 విభాగంలో అవికా రాయ్ అనే క్రీడాకారిణి ఏషియా సాఫ్టాల్ టోర్నమెంట్లో భారతదేశం తరపున ప్రాతినిధ్య వహిస్తుంటే ఇప్పుడు కడప జిల్లా నుండి ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురు సబ్ జూనియర్ రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల విజయనగరం జిల్లా బొబ్బిలి లో జరిగిన సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో కడప జిల్లా బాలుర జట్టు మూడవ స్థానం, బాలికల జట్టు నాలుగవ స్థానం సాధించడం, అందులో అద్భుత ప్రతిభ కనబరిచిన ఆటగాళ్ల కు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీలలో రాష్ట్ర జట్టు కు ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రాష్ట్ర స్థాయి జట్టుకు ఆ నలుగురు,,,**

సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి జట్టుకు నలుగురు కడప జిల్లా నుండి ఎంపికయ్యారు. బాలుర విభాగంలో మనోజ్, చైతన్య, బాలికల విభాగంలో సన, మదీనా లు మహారాష్ట్రలో జరిగే పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ ఎంపికల పట్ల ఆయా క్రీడాకారుల తల్లిదండ్రులు,కోచ్ లు, పాఠశాల యాజమాన్యాలు, కడప జిల్లా అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

**ప్రతిభకు పట్టం కడతాం; సెక్రటరీ రామ సుబ్బారెడ్డి**

సాఫ్ట బాల్ క్రీడలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు పట్టం కడతామని, సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలలో ఎవరు ప్రతిభ కనబరిస్తే వారికే రాష్ట్ర స్థాయి అవకాశాలు అందించామని, భవిష్యత్తులో కూడా కష్టపడే క్రీడాకారులకు అసోసియేషన్ తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి మరింతగా క్రీడాకారులను ప్రోత్సహిస్తామని, కడప జిల్లా నుండి ఒకరు భారత జట్టుకు, నలుగురు రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా మరింతగా సాఫ్ట బాల్ క్రీడా కోసం, క్రీడాకారుల కోసం కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. అలాగే తమకు ఎల్లప్పుడూ అండదండలు అందిస్తున్న చైర్మన్ సుధాకర్ యాదవ్ కి, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కూన రవికుమార్ కి,రాష్ట్ర సెక్రటరీ సుర శ్రీనివాసరావు కి, కన్వీనర్ రమణ కి, ఇతర సభ్యులకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన తెలియజేశారు.

# 'మీ మనస్తత్వం మార్చుకోండి...

## హిందీని వద్దంటే కుదరదు': విజయ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు

- తమిళనాడులో హిందీ బోధించకపోవడం కుదరదని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- నవోదయ స్కూళ్ల కోసం జిల్లాలవారీగా స్థలాలు గుర్తించాలని ఆదేశం
- స్థలాల గుర్తింపునకు తమిళనాడు ప్రభుత్వానికి మూడు నెలల గడువు
- త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తూ పాఠశాలలను అడ్డుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచన




## పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు:

# జగన్ పై అనిత ఫైర్

- డీఎస్సీ నియామకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అనిత మండిపాటు
- డీఎస్సీ పూర్తయిన ఏడాది తర్వాత బురద చల్లుతున్నారని ఆగ్రహం
- వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసని వ్యాఖ్య




ఏపీలో డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పూర్తయి ఏడాది గడిచిన తర్వాత, కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైసీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అనిత మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధారమైన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మరోవైపు, ఏపీపీఎస్సీ కుంబ రాజేశ్ ఆరోపించారు. డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు వేసిన 320 కేసులను న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 'జాబ్‌లెస్ క్యాలెండర్'తో యువతను మోసం చేసిన జగన్, ఇప్పుడు అత్యంత పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

# గణేశ్ నిమజ్జనాలు...

## డీజే వాహనాలను అడ్డుకోవద్దన్న మంత్రి నారా లోకేశ్

- వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతులు ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి
- అనుమతులు ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని సందేశాలు వస్తున్నాయన్న లోకేశ్



ఆంధ్రప్రదేశ్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి డీజే వాహనాల అనుమతులపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉత్సవాల సందర్భంగా డీజే వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేయాలని ఆయన హోంమంత్రి అనిత, డీజీపీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్న డీజే వాహనాలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదని పలువురు తన దంత్రి అనిత, డీజీపీ వెంటనే జోక్యం చేసుకోవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డీజే వాహనాలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను సులభతరం చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా క్లియరెన్సులు ఇవ్వాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా రాష్ట్రంలో ఒక్క డీజే వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేయకూడదని ఆయన స్పష్టంగా సూచించారు. ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా పండుగను జరుపుకునే వాతావరణం కల్పించాలని ఆయన పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు.



## వారణాసిలో చంద్రబాబు ప్రసంగానికి జేజేలు..

# "వెరీ వెల్" అంటూ రాజ్‌నాథ్ ప్రశంస

- దేశ ప్రయోజనాల కోసం ప్రధాని మోదీకి అండగా నిలవాలని పిలుపునిచ్చిన చంద్రబాబు
- VKS మంత్రంతో భారత్ అభివృద్ధి ప్రస్థానం అన్‌స్టాపబుల్ అని వ్యాఖ్య
- అయోధ్యలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని యూపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి

ప్రధానిగా మోదీ 25 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా వారణాసిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం "ప్రధాని నరేంద్ర మోదీ సరైన సమయంలో సరైన నాయకుడు (రైట్ టైమ్.. రైట్ లీడర్). ఆయన నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, కేవలం దేశ ప్రయోజనాల కోసం ప్రధాని మోదీకి మనమందరం అండగా నిలవాలి. ఎన్డీయే ఐక్యతే ఈ దేశానికి బలం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యకత వరకు చోటుచేసుకున్న విప్లవాత్మక మార్పులను సమగ్రంగా వివరించారు.

## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు:

## రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్

- తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి
- రజాకార్ల ఘోరాలను గత పాలకులు తొక్కిపెట్టారని మండిపాటు

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ పుట్టినరోజు..

## 'ఆశీర్వాద దీపం' వెలిగించిన నారా లోకేశ్

- ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు శుభాకాంక్షలు
- ఉండవల్లిలోని తన నివాసంలో 'ఆశీర్వాద దీపం' వెలిగించిన లోకేశ్
- మోదీకి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థన
- మోదీ నాయకత్వంలో దేశం వికసిత భారత్ వైపు సాగుతోందని ప్రశంసలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో 'నమో 76' అంటూ 'ఆశీర్వాద దీపం' వెలిగించి, ప్రధాని సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. "గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా, ఆయన ఆయురా రోగ్యాలతో, శక్తిసామర్థ్యాలతో దేశానికి చిరకాలం సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మా నివాసంలో ఆశీర్వాద దీపం వెలిగించాను" అని లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఫొటోలను లోకేశ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు.

ప్రజాసీమ

# 'మీ మనస్తత్వం మార్చుకోండి...

మొదటిపేజీ తరువాయి

జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. "తమిళనాడు గడ్డపై హిందీ బోధించబోమని చెప్పడం కుదరదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో నవోదయ పాఠశాలల స్థాపనకు అవసరమైన స్థలాలను గుర్తించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవాలని సూచించింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ అంశంపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేస్తూ, "మీరు మీ మనస్తత్వాన్ని మార్చుకోవాలి. నవోదయ విద్యాలయాలు కేంద్రం ఇస్తోంది.. వీటి వల్ల తమిళనాడు ప్రమాణాలేమీ తగ్గిపోవు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మెలగాలి. ఢిల్లీ ప్రజలు చెన్నై వారిని, అలాగే చెన్నై ప్రజలు ఢిల్లీ వారిని దూరం చేసుకోకూడదు" అని హితవు పలికింది. నవోదయ పాఠశాలల ఏర్పాటు ద్వారా తమిళనాడులో విద్యావకాశాలు మరింత మెరుగుపడతాయని కోర్టు అభిప్రాయపడింది. వివాదం నేపథ్యం ఇదే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే నవోదయ విద్యాలయాలు త్రిభాషా సూత్రాన్ని (హిందీతో సహా) అనుసరిస్తాయి. అయితే, తమిళనాడులో ద్విభాషా విధానం అమలవుతుండటంతో, హిందీని తప్పనిసరి చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది తమ విద్యా విధానానికి విరుద్ధమని వాదిస్తోంది. అంతేకాకుండా, ఇది ఒక ఐచ్ఛిక పథకమని, దీనిని కచ్చితంగా అమలు చేయాలని న్యాయస్థానం ఆదేశించలేదని పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో, ప్రతి జిల్లాలో ఆరు వారాల్లోగా స్థలాలను గుర్తించాలని 2025 డిసెంబర్ 15న సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని తమిళనాడు ప్రభుత్వం కోరగా, ధర్మాసనం అందుకు నిరాకరించింది. స్థలాల గుర్తింపు కోసం మరో మూడు నెలల గడువు ఇస్తూ, తదుపరి విచారణను డిసెంబర్ 14కి వాయిదా వేసింది. అయితే, తక్షణమే భూసేకరణ చేయాలని తాము చెప్పడం లేదని, కేవలం అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని మాత్రమే ఆదేశిస్తున్నామని కోర్టు స్పష్టం చేసింది. భాషా విధానంపై నెలకొన్న సమస్యలను కేంద్రంతో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించింది.

## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు: రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర పుటల నుంచి తొక్కిపెట్టారని మండిపడ్డారు. చరిత్రను ఎంత దాచాలని చూసినా సత్యం దాగిపోదని స్పష్టం చేశారు. ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి వెనుకాడాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఎంఐఎంకు అనుకూలంగా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాం పాలకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "నిజాం నిజంగానే మంచివాడైతే తెలంగాణ విమోచన కోసం సాయుధ పోరాటాలు ఎందుకు చేయాల్సి వచ్చింది? 'ఆపరేషన్ పోలో' ఎందుకు చేపట్టాల్సి వచ్చింది?" అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా ఓటు బ్యాంక్ రాజకీయాలకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడగింపు

### -మంథని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కార్నాటి కృష్ణ

(ప్రజా సీమ) :



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడగించినట్లుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజా, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కార్నాటి కృష్ణ లు తెలియజేశారు. ఇంటర్మీడియెట్, ఓపెన్ ఇంటర్, రెండేళ్ల ఐటీఐ, పాలిటెక్నిక్ లేదా 10౦2 అర్హత ఉండి రెగ్యులర్ గా డిగ్రీ చేయలేని యువతి, యువకులందరూ యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ www.online.braou.ac.in లేదా www.braouonline.in ద్వారా పదో తరగతి, ఇంటర్ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజులను సెప్టెంబర్ 30 లోగా చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం స్టడీ సెంటర్ ను లేదా మొబైల్ నంబర్ 73829 29649, 9948488737 లో సంప్రదించాలని కోరారు.

## మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

(ప్రజా సీమ) :




మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిషయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరిషయ్య మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ రాష్ట్రానికి స్వాతంత్రం రాలేదని, తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలనలో అరాచకత్వాలకు గురైందని, కేంద్ర ప్రభుత్వం అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా చివరి నిజాం ను తొలగించి తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసిందని ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నిజాం నుండి తెలంగాణ ప్రాంతం స్వాతంత్రం పొందిందని తెలియజేశారు. చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలోని దుర్మార్గాలను, తెలంగాణ సాయుధ పోరాట ముఖ్య ఘట్టాలను, ఆపరేషన్ పోలో గురించి విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, రామకృష్ణ, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, సందీప్ బోధనేతర సిబ్బంది దుర్గరాజు, రాజు, సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథని పట్టణభివృద్దే మంత్రి శ్రీధర్ బాబు ధ్యేయం

### -రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

(ప్రజా సీమ) :

మంథని పట్టణ అభివృద్దే మంత్రి శ్రీధర్ బాబు ధ్యేయమని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి లు అన్నారు. గురువారం మంథని పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో నష్టపోతున్న వారిని సంప్రదించి పనులు ముందుకు తీసుకెళ్లాలని తమకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారని వారు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా పక్షపాత వైఖరి అవలంబించవద్దని మంత్రి సూచించినట్లు వారు పేర్కొన్నారు. నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. మూల మలుపుల వద్ద అలాగే నాలుగు రోడ్లు కలిసే ప్రాంతం విస్తారంగా ఉండాలని ప్రణాళికలను రూపొందించినట్లు వారు వివరించారు. గతంలో రోడ్లు చిన్నగా ఉండడంతో రోడ్డు పక్కనే కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం మూలంగా అనేక ప్రమాదాలు జరిగేవి. ప్రస్తుతం జరుగుతున్న విస్తరణ పనుల్లో అవసరం అయిన చోట్ల నూతన స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు తో పాటు గ్రామస్తులు మహావాది విజయ్ కుమార్, రంగి



## వారణాసిలో చంద్రబాబు ప్రసంగానికి జేజేలు.. "వెరీ వెల్" అంటూ రాజ్‌నాథ్ ప్రశంస

మొదటిపేజీ తరువాయి

ఎఖూ మంత్రంతో అభివృద్ధి కాశీ క్షేత్రం ప్రధాని మోదీకి కర్మభూమి అని, ఇక్కడి ప్రజలు కేవలం తమ ఎంపీని మాత్రమే కాక, దేశానికి ఓ గొప్ప నాయకుడిని అందించారని చంద్రబాబు అన్నారు. "ఎఖూ (వాద్‌నగర్, కాశీ, సెప్టెంబర్) అనేది నేటి భారత అభివృద్ధి మంత్రం. ప్రధాని మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు అందుతున్నాయి. జల్ జీవన్ మిషన్, అమృత్ వంటి పథకాలతో 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కలిగింది. పీఎం కిసాన్ పథకం ద్వారా 11 కోట్ల మంది రైతులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు అందుతోంది," అని వివరించారు. కరోనా మహమ్మారి సమయంలో 200 కోట్ల వ్యాక్సిన్ డోసులు ఉత్పత్తి చేయించి, 140 కోట్ల మంది ప్రజలను కాపాడటమే కాకుండా, 101 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్లు అందించి మోదీ మానవత్వాన్ని చాటారని కొనియాడారు. టెక్నాలజీ నుంచి జాతీయ భద్రత వరకు ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి విధానాలతో ఒకప్పుడు రక్షణ పరికరాలు దిగుమతి చేసుకునే భారత్, ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరిందని చంద్రబాబు తెలిపారు. "టెక్నాలజీని పూర్తిస్థాయిలో అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ. స్పేస్, డ్రోన్, క్వాంటం, సెమీ కండక్టర్ టెక్నాలజీలతో యువతకు ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నారు. ఆయన దూరదృష్టితో దేశంలో 2.20 లక్షల స్టార్టప్‌లు ఏర్పాటయ్యాయి. యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారు," అని అన్నారు. మహిళా సాధికారతకు 'భేటీ బచావో-భేటీ పడావో', 'లఖ్‌పతీ దీదీ' వంటి పథకాలతో పాటు, చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి అధినియమ్' ఒక గేమ్ ఛేంజర్ కాబోతోందని అభిప్రాయపడ్డారు. దేశ భద్రత విషయంలో మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ, "ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని దాదాపు అంతమొందించారు. దానికి నేనూ ఒక బాధితుడినే. నక్సలైట్లు నన్ను టార్గెట్ చేశారు. కానీ మోదీ పాలనలో దేశం సురక్షితంగా ఉంది" అని చంద్రబాబు గుర్తుచేశారు. భవిష్యత్ ప్రణాళికలు, అయోధ్యలో శ్రీవారి ఆలయం దేశంలో నదుల అనుసంధానం కేవలం ప్రధాని మోదీతోనే సాధ్యమవుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "బ్రహ్మపుత్ర, గంగ, మహానది, గోదావరి, కావేరి నదులను అనుసంధానిస్తే భారత్ అభివృద్ధి అన్‌స్టాపబుల్ అవుతుంది," అని ఆయన అన్నారు. శతాబ్దాల కల అయిన అయోధ్య రామమందిర నిర్మాణాన్ని మోదీ నిజం చేశారని ప్రశంసించారు. ఈ సందర్భంగా, "త్రేతాయుగ దైవమైన శ్రీరాముని జన్మస్థలం అయోధ్యలో, కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని భావిస్తున్నాం. ఇందుకు 10 ఎకరాల భూమి కేటాయించాలి" అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను వేదికపైనే కోరారు. ప్రసంగానికి విశేష స్పందన 'ఆజ్ మే కాశీకే పవిత్ర ధర్తీ పర్ ఖడా హూ' అంటూ హిందీలో ప్రసంగాన్ని ప్రారంభించిన చంద్రబాబు, సభికులను తన ప్రసంగంలో భాగస్వాములను చేస్తూ ముందుకు సాగారు. 'దేశ్ బదల్ రహా హై, దేశ్ ఆగే బఢ్ రహా హై' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు సభికుల నుంచి పెద్ద ఎత్తున చప్పట్లు, హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. చంద్రబాబు ప్రసంగం ముగిశాక రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేకంగా స్పందిస్తూ, "చంద్రబాబు చాలా అద్భుతంగా మాట్లాడారు.. వెరీ వెల్.. వెరీ వెల్" అని ప్రశంసించి, ఆయనకు అభినందనగా చప్పట్లు కొట్టాలని సభికులను కోరారు. దీంతో రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్ మొత్తం కరతాళ ధ్వనులతో మార్మోగింది. కార్యక్రమానికి ముందు చంద్రబాబు, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి కాశీ విశ్వనాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 'సేవా సంకల్ప్ యాత్ర'ను జెండా ఊపి ప్రారంభించారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### -జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

(ప్రజా సీమ) :

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని సింగిల్ విండో కార్యాలయంలో సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రజాకార్ల అరాచకాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువ లేనివని అన్నారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా పాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాబు, దాసరి లక్ష్మీ మొండయ్య, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, బెజ్జెంకి సదానంద్, నారమల్ల విద్యాసాగర్, కొత్త స్వప్న, పైడాకుల రాకేష్, గూడెల్లి మధు మోహన్, మోతుకూరి సాగర్, నారమల్ల చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానాలకు ఓటర్ల నమోదు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 20న ఓటర్ల నమోదుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయనున్నారు. అప్పటి నుంచి నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు గడువు ఉంటుంది. వీటిని పరిష్కరించిన అనంతరం, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటు రద్దవుతుందని, కొత్త జాబితాలో పేరు నమోదైతేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఈ రెండు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను ప్రారంభించింది.

## 2004 అఫిడవిట్‌లో ఒక్క ఎకరం లేదు.. కేసీఆర్ భూములపై పొంగులేటి సంచలన ప్రశ్నలు

కేసీఆర్ స్వయంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లను గతంలో ఎక్స్‌లో పంచుకున్న పొంగులేటి.. తెలంగాణ ఉద్యమ కాలంలో, ఆ తర్వాత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆయన ఆస్తులు భారీగా పెరిగాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల అఫిడవిట్లే స్పష్టం చేస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలితే.. కేసీఆర్ కుటుంబానికి మాత్రం లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయని పొంగులేటి ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు, పేదలు, దళితులకు చెందిన అసైన్డ్ భూములను దోచుకోవడం వల్లే ఈ ఆస్తులు వచ్చాయా అని నిలదీశారు. అయితే ఇవన్నీ ఆరోపణలేనని, వాటిపై సంబంధిత ఆధారాలు లేదా అధికారిక నిర్ధారణను పొంగులేటి తన పోస్టులో వెల్లడించలేదు. ఉద్యమకారుల త్యాగాల పునాదులపై కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకుందని పొంగులేటి ఆరోపించారు. కేసీఆర్‌కు పుట్టుకతోనే వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ చెబుతున్నారని, మరి 2004 ఎన్నికల అఫిడవిట్‌లో ఆ వివరాలు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పులు రాశారా? లేక ప్రజలకు తప్పుడు సమాచారం చెబుతున్నారా? అని కేటీఆర్‌ను పొంగులేటి నిలదీశారు.

## మోదీ జన్మదినం.. రక్తదానం చేసిన ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

మొదటిపేజీ తరువాయి

ఆమె స్వయంగా రక్తదానం చేయడంతో పాటు, తన అవయవాలను దానం చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. అంతేకాకుండా, గిగ్ వర్కర్ల కోసం ఒక ప్రత్యేక సేవా కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. వివరాల్లోకి వెళితే, త్యాగరాజ్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో సీఎం రేఖా గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రక్తదానం చేశారు. అనంతరం, గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులతో సహా తన 14 అవయవాలను దానం చేయడానికి అంగీకరిస్తూ ప్రతిజ్ఞ చేశారు. అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెంచి, దానిని ప్రోత్సహించేందుకు స్టేట్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (సొట్టో), నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (నొట్టో) సంయుక్తంగా రూపొందించిన అవయవదాన పోర్టల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంపై సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో రేఖా గుప్తా స్పందిస్తూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పుట్టినరోజున 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా రక్తదానం చేశాను. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ, అంకితభావం, దేశ నిర్మాణం స్ఫూర్తితో ఈ కార్యక్రమం చేపట్టాం. రక్తదానం ప్రాణాలను కాపాడటమే కాదు, మానవత్వం పట్ల మన కర్తవ్యాన్ని చాటిచెబుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా, కేబినెట్ సహచరులు ఆశిష్ సూద్, మంజిందర్ సింగ్ సిర్సా, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఇదే స్ఫూర్తితో, తన నియోజకవర్గమైన షాలిమార్ బాగ్‌లో గిగ్ వర్కర్ల కోసం ఏర్పాటు చేసిన 'నమో శ్రామిక్ సేవా కేంద్రాన్ని' కూడా సీఎం ప్రారంభించారు. ఈ కేంద్రం కార్మికులకు విశ్రాంతి స్థలంగానే కాకుండా, రిజిస్ట్రేషన్, రెన్యూవల్, పథకాల సమాచారం, క్లెయిమ్‌లకు సహాయం వంటి సేవలను ఒకేచోట అందిస్తుంది. "దేశంలోని కార్మికుల గౌరవం, భద్రత, సంక్షేమానికి ప్రధాని మోదీ ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఆయన స్ఫూర్తితోనే ఈ కేంద్రం ఏర్పాటు చేశాం" అని సీఎం తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సెప్టెంబరు 17 చరిత్రకు మతం రంగు పులిమే ప్రయత్నం జరుగుతోంది: కవిత

బీజేపీ తీరుపైనా కవిత మండిపడ్డారు. ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా ఆనాటి చరిత్రకు మతం రంగు పులిమేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆ పోరాటం జరిగిన సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉనికిలోనే లేవని అన్నారు. జాగీర్దార్లు, జమీందార్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా మతాలకు అతీతంగా ప్రజలే స్వచ్ఛందంగా పోరాటం చేశారని కవిత తెలిపారు. వట్టికోట ఆళ్వార్ స్వామి, సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి వారు సైకిళ్లపై తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేశారు. కాళోజీ, దాశరథి, షోయాబుల్లాఖాన్, మగ్దూం మొయినుద్దీన్ వంటి కవులు, రచయితలు తమ రచనలతో ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపారని చెప్పారు. వారి స్ఫూర్తితో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వారు పోరాటంలో ముందుకు వచ్చారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రక్షణ సేన కూడా కులమతాలకు అతీతంగా ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని కవిత అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం పలికే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీ జన్మదినోత్సవం సందర్భంగా జ్యోతి గ్రామంలో "ఆశీర్వాద్ కా దీయా"

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని రాజంపేట నియోజకవర్గంలో సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో "ఆశీర్వాద్ కా దీయా" కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు.దేశ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధానికి గౌరవ సూచికంగా ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి ఆశీస్సులు మద్దతు తెలియజేయాలని ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు గౌరవ ప్రధాని మోదీ గారి ప్రజాసేవకు నిదర్శనంగా చేపట్టిన ఈ దీపోత్సవంలో రాష్ట్ర ప్రజలు ,నాయకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సబితమ్మను కలిసిన నాగముని రెడ్డి

## సిద్దవటం మండల అభివృద్ధి, స్థానిక ఎన్నికలపై చర్చ

సిద్ధవటం ప్రజా సీమ

కడప జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సబితమ్మను పెనుగొండలోని తన నివాసంలో గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా నాగ ముని రెడ్డి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల గురించి మంత్రితో చర్చించినట్లు అలాగే టక్కోలి గ్రామపంచాయతీలోని పలు అభివృద్ధి పనులపై మంత్రివర్యులకు వివరించినట్లు తెలిపారు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాలను గెలవాలని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని అన్నారు సిద్ధవటం మండల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని టక్కోలి గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు నా సహాయ సహకారాలు ఉంటాయని మంత్రివర్యులు తెలిపినట్లు పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు ధర్మసేనారెడ్డి పాల్గొన్నారు



# టీమ్ పవర్ బాయ్స్ ఆధ్వర్యంలో గణేష్ మహారాజ్ ఉత్సవాలు

## - హాజరైన జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు

మదనపల్లె (ప్రజా సీమ) :

తట్టివారిపల్లి చంద్రారెడ్డికాలనీలో జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలు మరియు టీమ్ పవర్ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.టీమ్ పవర్ బాయ్స్ నిర్వాహకులు మరియు జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలు గణేష్,విజయ్ కుమార్,రమేష్,రియాజ్,ప్రసాద్,చిన్ని,సిన,బాలు,బద్రీ,రాజు వారి ఆత్మీయ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు.అనంతరం ఉత్సవ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ప్రజలందరికీ సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు, శాంతి,ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షించారు.యువత ఐక్యతతో,భక్తిశ్రద్ధలతో ఇలాంటి ఆధ్యాత్మిక మరియు సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన సోను,జనసేన నవాజ్,సుప్రీం హర్ష,సత్య,పునీత్ చౌదరి,ప్రవీణ్,అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సత్కారం..!

(ప్రజా సీమ) :

కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా వరుసగా రెండొవ సారీ నియమితులైన సయ్యద్ సయీద్ అన్వర్ కు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు శాలువా కప్పి ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రన్ గౌడ్, గాండ్ల మోహన్, గడప కృష్ణమూర్తి, బోనాల సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో గేట్-జామ్-2027 పరీక్షలపై అవగాహన

## - హాజరైన ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ రత్నకుమార్ అన్నబత్తుల





మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్శిటీలో విద్యార్థులకు జాతీయ స్థాయి గేట్-జామ్ పరీక్షలపై అవగాహన కల్పించేందుకు గురువారం గేట్-జామ్ -2027 ఔట్రీచ్ ప్రోగ్రాంను నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ (ఐఐటీ మద్రాస్) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ రత్నకుమార్ అన్నబత్తుల హాజరై గేట్,జామ్ పరీక్షల ప్రాధాన్యత,ఉన్నత విద్య,పరిశోధన మరియు కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేట్,జామ్ వంటి జాతీయ స్థాయి పరీక్షలు విద్యార్థులకు ఐఐటీలు,ఐఐఎస్సీ,ఎన్ఐటీలు తదితర ప్రముఖ ఉన్నత విద్యా సంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించడంతో పాటు పరిశోధనా రంగంలో ముందుకు సాగేందుకు విలువైన అవకాశాలను కల్పిస్తాయన్నారు. ఇంజనీరింగ్, సైన్స్ మరియు సంబంధిత విభాగాల్లో విద్యార్థులు తమ ప్రాథమిక అంశాలపై బలమైన పట్టు సాధించి,క్రమబద్ధమైన అధ్యయన ప్రణాళికతో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.గేట్ స్కోర్ ద్వారా ఎం.టెక్,ఎం.ఇ,పీహెచ్డీ వంటి ఉన్నత విద్యా కార్యక్రమాల్లో ప్రవేశ అవకాశాలతో పాటు,అర్హతలను బట్టి ఫెలోషిప్‌లు,ఆర్థిక ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.జామ్ పరీక్ష ద్వారా ఫిజిక్స్,కెమిస్ట్రీ,మ్యాథమేటిక్స్,బయోటెక్నాలజీ తదితర సైన్స్ విభాగాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ,విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యతో పాటు పరిశోధనా రంగంలో తమ కెరీర్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.పరీక్షల సన్నద్ధతలో భాగంగా గత సంవత్సరాల ప్రశ్నపత్రాలను విశ్లేషించడం,నాణ్యమైన ఆన్‌లైన్ లెక్చర్లను వినియోగించుకోవడం,మాక్ టెస్టులు రాయడం,నిరంతరం సాధన చేయడం ద్వారా పరీక్షా విధానంపై అవగాహన పెంచుకోవచ్చని తెలిపారు.ముఖ్యంగా ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులకు గేట్ స్కోర్ ద్వారా ప్రతిష్టాత్మక సంస్థల్లో ఎం.టెక్, ఇంటిగ్రేటెడ్ ఎం.టెక్,పీహెచ్డీ తదితర ఉన్నత విద్యా కార్యక్రమాల్లో ప్రవేశ అవకాశాలతోపాటు, కొన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో (పీ.ఎస్.యు) ఇంజనీర్ స్థాయి ఉద్యోగ నియామకాల్లో కూడా ఉపయోగపడే అవకాశం ఉందని తెలిపారు.విద్యార్థులు తమ ఆసక్తి,లక్ష్యాలకు అనుగుణంగా గేట్-జామ్ పరీక్షలను కెరీర్ అభివృద్ధికి ఒక ముఖ్యమైన అవకాశంగా భావించి ,ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని సూచించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,అసిస్టెంట్ డీన్-అకాడెమిక్స్ డాక్టర్ బాలాజీ దామోదర్,కో-ఆర్డినేటర్ డాక్టర్ వినీత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

## - ప్రతి గ్రామం,ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేయాలి

## - మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ సూచనలు

## - పార్టీ కార్యవర్గ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ





మదనపల్లె (ప్రజా సీమ) :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా,మదనపల్లె మండల విస్తృత స్థాయి సమావేశం గురువారం బెంగళూరు రోడ్డులోని మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్ గెస్ట్ హౌస్ వద్ద నిర్వహించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులను క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయడం, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు నాయకులు ,కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.మండల పార్టీ కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి వైఎస్సార్‌సీపీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.సమావేశానికి వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో నిసార్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కుతంత్రాలతో స్థానిక ఎన్నికలను ప్రభావితం చేయాలనుకుంటోందని,పోలింగ్ కేంద్రాలను ఇష్టారీతిన మార్చుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి అత్యంత కీలకమైనవని,ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తరువాత కాకుండా ముందుగానే ప్రతి గ్రామం,ప్రతి పంచాయతీ,ప్రతి వార్డు స్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్.ఈ.సి సభ్యురాలు షమీమ్ అస్లాం మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ,స్థానిక సమస్యలు,ప్రజల అవసరాలు,ప్రభుత్వ కార్యక్రమాల అమలు పరిస్థితి తదితర అంశాలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకత్వానికి తెలియజేయాలని సూచించారు.మాజీ మునిసిపల్ చైర్మన్ వి.మనుజా రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు బలమైన సంస్థాగత వ్యవస్థ ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు.ఇందులో భాగంగా పార్టీ కార్యవర్గ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.పార్టీ సంస్థాగత కార్యక్రమాల్లో కార్యవర్గ సభ్యుల బాధ్యత,వారి పాత్రను మరింత స్పష్టంగా చేయడంతోపాటు,పార్టీ కార్యకలాపాలను క్రమబద్ధంగా నిర్వహించేందుకు ఈ గుర్తింపు కార్డులు ఉపయోగపడతాయని కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.మండల పార్టీ కన్వీనర్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గుర్తింపు కార్డులు పొందిన ప్రతి కార్యవర్గ సభ్యుడు తనకు అప్పగించిన బాధ్యతను గౌరవంగా స్వీకరించి,పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి,మండల ప్రత్యేక ఆహ్వానితులు వెలుగు చంద్ర,దండు శేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,వైస్ ఎంపిపిలు రమణ,నందిని తాజ్,మాజీ సర్పంచులు వలసపల్లి నాగరాజ రెడ్డి,ఆనంద పార్థ సారథి,మండల ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు,తట్టి నాగరాజ రెడ్డి,పారేసి, శరత్ రెడ్డి,బుడ్డయ్య, సుధాకర,వెంకటరమణ మాజీ కౌన్సిలర్లు గుండ్లూరు రఫీక్,ఈశ్వర్ నాయక్, నాయకులు పోతబోలు నాగరాజ,కత్తి రాజు,యూనస్,బయ్యా రెడ్డి,శంకర్ నాయక్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,బండపల్లి వెంకట రమణ,కొత్తపల్లి మహేశ్,కొత్తపల్లి నాగార్జున నాయుడు, మాధవ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,సాంబశివా రెడ్డి,వడిగల శ్రీకాంత్,గుదిటి చరణ్,నవాజ్ అలీఖాన్,సాధిక్, షేక్ జబి,ఖిజర్,నూర్ మొహియుద్దీన్ ఖాన్,తాజ్ బాషా (క్వాలిటీ నట్స్) శారదా రెడ్డి,వినుతా భాయి,మేరీ,నాగమణి,అమ్మాజాన్, షేక్ షమ,జహీర్,రియాజ్,రెడ్డెప్ప రెడ్డి,సురేంద్ర రెడ్డి,మహేష్,భాను తదితరులతోపాటు పలువురు క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## - రాధాకృష్ణ సిల్క్స్ అధినేత ఉప్పు రామచంద్ర ప్రశంసలు

మదనపల్లె (ప్రజా సీమ) :

ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పదాత అని నీరుగట్టువారిపల్లెలోని రాధాకృష్ణ సిల్క్స్ అధినేత ఉప్పు రామచంద్ర ప్రశంసించారు.గురువారం కృష్ణాజలాలు మదనపల్లికి చేరుకున్నాయి.ఈ నేపథ్యంలో కోళ్లబైలు పంచాయతీలో నిర్వహించిన జలహారతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరు కాగా ఉప్పు రామచంద్ర మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉప్పు రామచంద్ర మాట్లాడుతూ షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మదనపల్లికి అన్ని మంచి శకునాలేన్నారు.ఇక్కడ ప్రజల దశాబ్దాల కళ అయినటువంటి జిల్లా కేంద్రం ఏర్పాటు కావడం,ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు కావడం,హంద్రీ-నీవా కాలువ ద్వారా నియోజకవర్గంలోని చెరువులను నింపడం వంటి చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.నిస్వార్థంగా ప్రజాసేవ చేసే అతికొద్ది మంది రాజకీయ నాయకులలో ఎమ్మెల్యే ఒకరని కొనియాడారు.ప్రజా శ్రేయస్సు,నియోజకవర్గం అభివృద్ధి కోసం షాజహాన్ బాషా అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.ఆయన సారథ్యంలో నియోజకవర్గం అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# అదిక ఉష్ణోగ్రత, వేడి నుండి పసుపు పంటను కాపాడుకోవడం -యాజమాన్య పద్దతులు





ఉద్యనాధికారి యస్. శ్రీనివాసుల రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

సిద్ధవటం మండలం పెద్దపల్లె రైతు భరోసా కేంద్రం పరిధిలో సాగుచేసిన పసుపు పంటను ఉద్యనాధికారి యస్. శ్రీనివాసుల రెడ్డి పర్యటించి రైతులతో అదిక ఉష్ణోగ్రత, వేడి నుండి పసుపు పంటను కాపాడుకోవడం , ప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్దతులు గురించి చర్చించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు పంట సాగుకు తేమతో కూడిన వేడి వాతావరణం అత్యంత అనుకూలం. ఈ పంట సాదారణంగా 20 డిగ్రీ సెంటీగ్రేడ్ నుండి 35 డిగ్రీ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత ఉన్నప్పుడు బాగా పెరుగుతుంది. వాతావరణంలో వేడి మరింత పెరిగినా పంటపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతుంది.పంటపై అదిక వేడి ఉ ఉష్ణోగ్రతల ప్రభావం వలన పంట ప్రారంభ దశలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా వుంటే దుంపల నుండి వేర్లు రావడం ఆలస్యం అవుతుంది. మొలక శాతం కూడా గణనీయంగా తగ్గుతుంది. మితిమీరిన ఎండ తీవ్రతకు పసుపు ఆకుల చివర్లు ఎండిపోవడం లేదా మాడిపోవడం మరియు ఆకులు త్వరగా ముదిరి పోవడంతో పాటు మొత్తం పంట ఎదుగుదల కుంటు పడుతుంది తెలిపారు .అలాగే ఆకుల అంచులు, చివర్లు గోదుమ రంగులోకి మారి, ఎండిపోయి, పెళుసుగా తయారవుతాయి. ఆకులు వాటి ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు పచ్చ లేదా పాలిపోయిన రంగులోకి మారిపోతాయి. తద్వారా కావాల్సిన ఆహార పదార్థాల తయారీ మొక్కలలో తగ్గి మొక్క పెరుగుదల దెబ్బతింటుందని . నేలలోని తేమశాతం త్వరగా ఆవిరై భూమి లోపల దుంప ఏర్పాటు, దుంప ఊరడాన్ని మరియు పెరుగుదలపై ప్రభావం చూపుతుంది . ప్రధాన ఔషదమైన కుర్కుమిన్ శాతం మరియు రంగు తగ్గే అవకాశం కలదని రైతులకు వివరించారు.. 1. అదిక ఉష్ణోగ్రత మరియు వేడి నుండి పంటను కాపాడుకొను టకు చేపట్టవల్సిన యాజమాన్య పద్దతులు తెలుపుతూ పసుపు పంట దశలో పచ్చి రొట్ట ఆకులు లేదా వరిగడ్డి లేదా వేరు శనగ పొట్టుతో మందపాటి సేంద్రీయ మల్చ్ పొరను లేదా ఆచ్ఛాదన చేయుట ద్వారా భూమిలోని వేడిని తగ్గించి , తేమ ఆవిరి కాకుండా కాపాడుతుంది . వేరు వ్యవస్థ దగ్గర ఉష్ణోగ్రతను తగ్గించి చల్లబరుస్తుంది. కలుపు మొక్కల రాకుండా కూడా అడ్డుకుంటుంది . అలాగే వేసవి తరహా అదిక వేడి వాతావరణ పరిస్తుతలలో నీటి తడులను ప్రతి 3-4 రోజులకోకసారి క్రమం తప్పకుండా తేలిక పాటుగా నీటి తడులను తక్కువ కాల వ్యవదిలో ఇవ్వడం ద్వారా పంటలను కాపాడాలి. పగటి పుట కాకుండా చల్లని ఉదయం లేదా సాయంత్రం సమయాలలో నీరు పెట్టడం చేపట్టాలి. దీనివల్ల మొక్క వేర్లు ఒత్తిడికి గురికావు . పొలంలో నీరు ఎక్కడ నిల్వ వుండకుండా మరుగు నీటి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలి. దుంపకుళ్ళు వ్యాప్తిని నిరోదించాలి చూసించారు, ప్రతికూల వాతావరణ పరిస్తుతలలో మొక్కలు ఒత్తిడికి గురికాకుండా సమతుల్య పోషకాల యాజమాన్యం అనగా రసాయనిక ఎరువులతోపాటు బాగా కుళ్లిన దిబ్బ ఎరువులను , వర్మికంపోస్ట లాంటి సేంద్రీయ ఎరువులను తప్పకుండా వాడాలి. దీనివలన భూమిలో తేమను నిలుపుకునే గుణం పెరుగుతుంది. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ తో పాటు అవసరమైన సూక్ష్మపోషకాల మిశ్రమం ను సిపారశు మేర పిచికారి చేసుకోవాలి .పైపాటుగా యాంటీ-ట్రాన్సిపరెంట్లు లేదా జీవ ఉత్ప్రేరకాలను పిచికారి చేయుటవలన వలన మొక్కలు వడలిపోకుండా కొంతవరకు కాపాడుకోవచ్చును తెలిపారు. అధిక వేడి , గాలిలో తేమ శాతం హెచ్చు తగ్గుల వలన చీడపీడల ఎక్కువగా ఆశించే అవకాశం కలదు. అలాగే ఆకులు ఎండిపోవడం మరియు అక్కడక్కడా గుంపులు గుంపులుగా మొక్కలు కుళ్లిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే అది దుంపకుళ్ళు రోగం. నివారణకు తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. మెటలాక్షిల్ మరియు మంకోజెబ్ మిశ్రమాన్ని లేదా కాపర్-ఆక్సీ-క్లోరైడ్ ను మొక్క మొదళ్ళు తడిచేలాగా పిచికారి చేసుకోవాలని ఆయన రైతులను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు ప్రేమ సందీప్, ప్రియదర్శిని రైతులు నాగం మల్లికార్జున రెడ్డి, పుల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు

# సాయి గణేష్ మందిరంలో ఘనంగా అన్నదానం

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు

సిద్ధవటం ప్రజా సీమ

సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్.కే.ఆర్. నగర్‌లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి సన్నిధిలో ఏర్పాటు చేసిన సాయి గణేష్ మందిరంలో గురువారం నాలుగో రోజు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమానికి ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు హాజరై సాయి గణేష్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. సీఐ స్వయంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు, యువత శాంతియుత వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే ప్రాంతాల్లో భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జింకా శ్రీనివాసులు,ఉక్కడాల శివ, జొన్నాదుల శ్రీనివాసులు, నూకల సుబ్బరాయుడు,దాసరి బాబు,మునగపాటి తేజ, తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన పాల్ చంద్రశేఖర్

## - పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అధినేత సూచనలు

మదనపల్లె (ప్రజా సీమ) :

వైయస్సార్సీపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డిని మదనపల్లె పట్టణానికి చెందిన అన్నమయ్య జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు పాల్ చంద్రశేఖర్ (బేబీ వెల్ కం శేఖర్) గురువారం తాడేపల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అన్నమయ్య జిల్లాలో క్రిస్టియన్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకొన్నారు. అన్నమయ్య జిల్లాలో వైకాపా క్రిస్టియన్ విభాగం అద్భుతంగా పనిచేస్తున్న వైనంపై వై.యస్.జగన్ సంతృప్తిని వ్యక్తం చేశారు.రాజకీయ జీవితంలో సుదీర్ఘ అనుభవం కలిగిన పాల్ చంద్రశేఖర్ సేవలను కొనియాడారు.జిల్లా క్రిస్టియన్ విభాగం అధ్యక్షుడి హోదాలో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న తీరును ఆయన ప్రశంసించారు.అర్ధగంట బేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.క్రిస్టియన్లు పార్టీకి సైన్యంలా పని చేస్తున్నారని పాల్ చంద్రశేఖర్ పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లారు.త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత పెంచాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు జాన్ వెస్లీ ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.పాల్ చంద్రశేఖర్ పార్టీ చేస్తున్న సేవలు అద్భుతమని ప్రశంసించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.మాజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,రాజంపేట ఎం.పి. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిసార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, పరిశీలకురాలు అనుష రెడ్డి,మాజీ యం.యల్.సి బి.నరేష్ కుమార్ రెడ్డి,ఎ.పి.ఎం.డి.సి మాజీ చైర్మెన్ షమీమ్ అస్లామ్,మదనపల్లి మాజీ మునిసిపల్ చైర్మెన్ మనూజా రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతిల అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కీలక నేత ఉదయ కుమార్ అద్భుతంగా పనిచేసి శ్రమించినట్లు వై.యస్.జగన్ కి పాల్ చంద్రశేఖర్ ఈ సందర్భంగా వివరించారు.అతి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు,2029 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన వెల్లడించారు.



# 11 బెటాలియన్ లో ఆయుష్ వైద్యం శిబిరం

## కమాండెంట్, ఆనంద్ రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

ఆయుష్ వైద్యరంగం పట్ల ప్రజలు ఆసక్తి చూపి ప్రతి ఒక్కరు ఆయుష్ విభాగంలో ఉన్న యునాని, ఆయుర్వేదం, హోమియో వంటి వైద్యాన్ని తీసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయం కమాండెంట్ ఆనంద్ రెడ్డి తెలిపారు మండలంలోని భాకరాపేట సమీపాన ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయంలో గురువారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయుష్ ఆరోగ్య శాఖ తరుపున ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న పేషెంట్లకు ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్ వైద్య చికిత్స సేవలు అందించారు ఈ సందర్భంగా కమాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టిన రోజు పురస్కరించుకొని ఆయుష్ శాఖ పెద్ద ఎత్తున ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని ఆయుష్ వైద్యం అన్ని రకాల వ్యాధులకు మందులు ఉన్నాయని కరోనా విపత్తులో ప్రతి ఒక్కరూ ఆయుష్ వైద్యాన్ని వాడి కరోనా విపత్తు నుండి చాలామంది ఆరోగ్య వంతులుగా ఉన్నారని దేశ ప్రధాని నరేంద్ర మోడీ, చేస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని ఆయుష్ వైద్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి గ్రామంలో ఆయుష్ డిస్పెన్సరీ ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో యూనిట్ మెడికల్ వైద్యాధికారి, డాక్టర్ సుదర్శన్ రెడ్డి సిద్ధవటం, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, సాయి లోకేష్, బిజెపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాండెడ్, వెంకటప్ప, రాజశేఖర్, అల్లోపతి వైద్య సిబ్బంది, తదితర బిజెపి నేతలు, బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు






# అట్టహాసంగా వాస్తుశిల్పి విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలు

## - హాజరైన అన్నమయ్య జిల్లా డిఆర్ఓ వెంకటేష్

## - విశ్వబ్రాహ్మణులు శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

## - విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి హర్షం

మదనపల్లె (ప్రజా సీమ) :




దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని చేతివృత్తుల వారు తమ నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) వెంకటేష్ సూచించారు.గురువారం మదనపల్లి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్ఓ వెంకటేష్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ చారి,బీసీ సంక్షేమ అధికారి తేజస్విని తదితరులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిర్మాణం,శిల్పకళ,చేతివృత్తులు,సాంకేతిక నైపుణ్యాలకు విశ్వకర్మ ప్రతీకగా నిలిచారని చెప్పారు.తరతరాలుగా వస్తున్న కళా నైపుణ్యాన్ని కాపాడుకుంటూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చేతివృత్తుల వారికి సూచించారు.విశ్వబ్రాహ్మణులు తమ కళా నైపుణ్యంతో సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ముఖ్యంగా స్వర్ణకారులు ఆధునిక అవసరాలకు అనుగుణంగా వినూత్న ఆభరణాలను రూపొందిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు.విశ్వకర్మ భగవానుని ఆశీస్సులతో విశ్వబ్రాహ్మణులు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు.స్వర్ణకారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్,ప్రత్యేక కాలనీ ఏర్పాటు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.పదిమంది స్వర్ణకారులు ఒక గ్రూపుగా ఏర్పడి క్లస్టర్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా బ్యాంకు రుణాలు,యంత్రాలు అందించే దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు.తిరుపతిలో విశ్వబ్రాహ్మణ సంఘానికి స్థలం,విజయవాడలో రెండు ఎకరాల స్థలం కేటాయించి శిక్షణ,ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు.చేతివృత్తిదారులకు రుణాలు,యంత్రాలు అందించి ఉపాధి అవకాశాలు పెంచేలా

# పేద ప్రజలను మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోండి

## ఎన్నారై జయరాం

**సిద్ధవటం ప్రజా సీమ**

ప్రభుత్వ రెవిన్యూ డీకేటి స్థలాలు కబ్జా చేసి రెవిన్యూ రికార్డు నందు పేర్లు నమోదు చేసుకొని పేద ప్రజలకు అందవలసిన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారని ఎన్నారై జయరాం తెలిపారు మండలంలోని మాధవరం1,2,3, వార్డు గ్రామంలోని తన నివాసంలో ఆయన గురువారం మాట్లాడుతూ రెవిన్యూ రికార్డు నందు పేర్లు నమోదు చేసుకొని పేద ప్రజలకు అందవలసిన ప్రభుత్వ స్థలాలను మా గ్రామంలో నలుగురు వ్యక్తులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ప్రభుత్వ స్థలాలు కబ్జా చేశారని తెలిపారు శాఖరాజు పల్లి సర్వే నెంబర్, 421/1,427/1 మాధవరం, 1,2,3, గ్రామంలో పెద్ద ఎత్తున రెవెన్యూ నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ స్థలాలు కబ్జా చేశారని వీటిపై సమగ్ర విచారణ చేయాలని కడప జిల్లా కలెక్టర్, చెరుకూరి శ్రీధర్ దృష్టికి లిఖిత పూర్వకంగా నివేదిక సమర్పించగా విచారణ నిమిత్తం కడప కలెక్టర్ సిద్ధవటం తాసిల్దార్ కు నివేదిక పంపించారని తెలిపారు రెవిన్యూ రికార్డులలో ఖాళీగా ఉన్న పేజీలలో కొంతమంది రెవెన్యూ సిబ్బంది అండదండలతో పేర్లు నమోదు చేయించి సమాచారం చట్టం క్రింద వివరాలు సేకరించుకొని ప్రభుత్వ స్థలాలు కబ్జా చేశారని వారికిచ్చిన స్థల ధ్రువీకరణ పత్రాల యందు అధికారుల సంతకాలు తేడాగా ఉన్నాయని వీటన్నిటిపై సమగ్ర విచారణ చేయమని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు, సిద్ధవటం మండల తాసిల్దార్ విజయ్ కుమార్ సమగ్రమైన విచారణ చేసి అలాంటి వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు



# పవిత్రమైన పాపాఘ్న నదిని కాపాడండి

## - కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

పవిత్రమైన పాపాఘ్ననది తీర ప్రాంతాలు ఆక్రమణకు గురవుతున్నాయని, వీటి నుంచి పాపాగ్ననదిని కాపాడాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి కోరారు. గురువారం స్థానిక తహసీల్దార్ శివశంకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పాపాగ్ననదీ తీర ప్రాంతంలో కొందరు వ్యక్తులు పంటలు సాగు చేస్తున్నారని, దీంతో నదీ పరివాహక ప్రాంతం ఆక్రమణకు గురైందన్నారు. ఓ వైపు వేంపల్లె నుంచి గాలివీడు వరకు, మరోవైపు వేంపల్లె నుంచి కమలాపురం వరకు నది ప్రాంతాల్లో పంటలు సాగు చేస్తున్నారని, పాపాఘ్ననది కుంటలా కనిపిస్తోందన్నారు. గతంలో నది ఆక్రమణకు గురైందని, అప్పట్లో వరదల కారణంగా నదీ తీర ప్రాంతాలు కొట్టుకు పోయినప్పటికీ కూడా తిరిగి కొందరు అక్రమార్కులు పాపాఘ్న నదిలో పంటలు సాగు చేస్తున్నారని మండిపడ్డారు. పంటలకు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడం ద్వారా స్వచ్ఛమైన పాపాఘ్న నది కలుషితం అవుతుందన్నారు. అలాగే నీటి బోర్లు ఎక్కడ అంటే అక్కడే వేయడం వల్ల నదిలో భూగర్భ జలం తగ్గే ప్రమాధం ఉందన్నారు. మోటర్ల కోసం విద్యుత్ తీగలను ఏరంతా లాగారని, ఆ తీగలు జంతువులు, మనుషులకు తగిలే ప్రమాదం ఎంతైనా ఉందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే సర్వే చేసి ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకుని పాపాగ్ననదిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామన్నారు. నాయకులు సుబ్రమణ్యం, రామాంజనేయ రెడ్డి, రామకృష్ణ, వేమయ్య, రవీంద్రారెడ్డి, బద్రీ, నరేంద్ర, ఆంజనేయులు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నాలన్నీ తొలిగి సుభిక్షంగా ఉండాలి

## - టిడిపి మండల ఇంచార్జ్ రఘునాథ్ రెడ్డి

## - గణనాథునికి ప్రత్యేక పూజలు

**వేంపల్లె ప్రజాసీమ:**

విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో విఘ్నాలన్నీ తొలిగి ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల ఇంచార్జ్ రఘునాథ్ రెడ్డి ప్రార్థించారు. గురువారం రెడ్డయ్య కాలనీ యూత్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు గణేష్ విగ్రహా మండపాన్ని సందర్శించారు. అనంతరం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదానం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సంప్రాదాయలకు పండుగలు ఓ ప్రతికలని, ఆ గణనాథుని దివ్యాశీస్సులు ప్రతి ఇంటా నెలకొని ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరబద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, నాయకులు మొండోడు గౌస్, మహమ్మద్, జనసేన నేత దాసరి రవిశంకర్, కాలనీ యువత నాగేంద్ర, ఓబులేసు, రాజా, జయరాములు, కోనేటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుడిపై భక్తిని చాటుకున్న చెన్నై హాట్ పప్స్ యాజమాన్యం

## - శ్రీవారి నగర్ గణేశుడికి 10 కేజీల లడ్డు బహుకరణ

## - కృతజ్ఞతలు తెలిపిన ఉత్సవ కమిటీ సభ్యులు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని రింగ్ రోడ్డు నందు గల చెన్నై హాట్ పప్స్ యాజమాన్యం ఆధ్యాత్మికతను చాటింది. అనపగుట్ట ,శ్రీవారి నగర్ నందు ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రీతిపాత్రమైన 10 కేజీల లడ్డును బహుకరణ చేశారు. గురువారం చెన్నై హాట్ పప్స్ యజమానులైన బాలరాజు,రమ్య,సతీష్,రత్నలు ఉత్సవ కమిటీకి ఈ లడ్డునూ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీవారి నగర్ నందు గణేశుడి ఉత్సవాలు బ్రహ్మోండంగా నిర్వహిస్తారని,ఈ ఏడాది సైతం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. సంస్కృతి,సాంప్రదాయాలకు పర్వదినాలకు నిదర్శనమని ఇందులో భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శమని పేర్కొన్నారు. శ్రీవారి నగర్ వినాయకుడికి లడ్డు బహుమతిగా అందించడం మా పూర్వజన్మ సుకృతమన్నారు. మున్ముందు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మావంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు,స్థానికులు మాట్లాడుతూ వినాయక చవితితోపాటు ఇతర పర్వదినాలను ఐకమత్యంతో జరుపుకుంటమన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని,ఇందుకు లడ్డు వితరణ చేసి చెన్నై హాట్ పప్స్ యజమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వారి కుటుంబంపై బొజ్జ గణపయ్య కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారి వ్యాపారం అద్భుతంగా సాగాలని ఆకాంక్షించారు. నేడు అనగా శుక్రవారం వినాయక నిమజ్జనం నిర్వహిస్తున్నామని లడ్డు వేలం,అన్నదానం కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. శ్రీవారి నగర్ వాసులతోపాటు ఆసక్తి కలిగిన వారు లడ్డూ వేలంలో పాల్గొనవచ్చునని వారు పిలుపునిచ్చారు. అనంతరం చెన్నై హాట్ పప్స్ నిర్వాహకులను ఉత్సవ కమిటీ,స్థానిక ప్రజలు శాలువాలతో ఘనంగా సన్మానించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు చిన్న వెంకట రమణా రెడ్డి,యువకిశోర్ రెడ్డి,రాధమ్మరుచిత,చిన్న లడ్డు దాత సదుం సురేంద్ర,సుంకర కృష్ణ (టిటిడి) సతీమణి సుంకర కళావతి,మనువడు కత్తి సుశాంత్,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు అండగా చమర్తి

## చమర్తి చొరవతో పింఛన్ దారుల కష్టాలకు బ్రేక్

## అవ్వ,తాతల కళ్లలో ఆనందమే కూటమికి సంతృప్తి

## కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలలో జాప్యం చేయవద్దని తహసీల్దారు కు సూచనలు

## అర్హుడైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించాలని చమర్తి ఆదేశాలు..





**రాజంపేట,(ప్రజా సీమ)**

వృద్ధులు,వికలాంగులు వితంతువుల కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలో అర్హులైన ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పింఛన్లకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం సామాజిక మాధ్యమాలలో బుధవారం వైరల్ అవ్వగా స్పందించిన జగన్ మోహన్ రాజు గురువారం రాజంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. పింఛన్ దరఖాస్తుదారులకు తక్షణమే ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని,పత్రాలు జారీ విషయంలో అధికారులు ఇబ్బంది పెడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అహర్నిశలు పాటుపడే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని,అర్హుడైన ఏ ఒక్క లబ్ధిదారుడు పింఛన్ అవకాశం కోల్పోకూడదని తహసిల్దార్ దస్తగిరియ్యకు సూచించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి జారీ విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించకుండా శరవేగంగా స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని ఆదేశించారు. నూతన పెన్షన్ల దరఖాస్తుకు గడువు పెంచినా వినియోగించుకోలేని లబ్ధిదారులకు చమర్తి చొరవతో దరఖాస్తు విధానం,లభ్యత సుగమమవడంతో రాజంపేట నియోజకవర్గ ప్రజలు ఆయన విశాల హృదయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అట్టహాసంగా వాస్తుశిల్పి విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలు

## - హాజరైన అన్నమయ్య జిల్లా డిఆర్ఓ వెంకటేష్

## - విశ్వబ్రాహ్మణులు శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

## - విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి హర్షం






**మదనపల్లె (ప్రజా సీమ) :**

దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని చేతివృత్తుల వారు తమ నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) వెంకటేష్ సూచించారు. గురువారం మదనపల్లి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్ఓ వెంకటేష్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ చారి,బీసీ సంక్షేమ అధికారి తేజస్విని తదితరులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో అధికా రికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణం,శిల్పకళ,చేతివృత్తులు,సాంకేతిక నైపుణ్యాలకు విశ్వకర్మ ప్రతీకగా నిలిచారని చెప్పారు. తరతరాలుగా వస్తున్న కళా నైపుణ్యాన్ని కాపాడుకుంటూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చేతివృత్తుల వారికి సూచించారు. విశ్వబ్రాహ్మణులు తమ కళా నైపుణ్యంతో సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా స్వర్ణకారులు ఆధునిక అవసరాలకు అనుగుణంగా వినూత్న ఆభరణాలను రూపొందిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుని ఆశీస్సులతో విశ్వబ్రాహ్మణులు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. స్వర్ణకారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్,ప్రత్యేక కాలనీ ఏర్పాటు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పదిమంది స్వర్ణకారులు ఒక గ్రూపుగా ఏర్పడి క్లస్టర్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా బ్యాంకు రుణాలు,యంత్రాలు అందించే దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. తిరుపతిలో విశ్వబ్రాహ్మణ సంఘానికి స్థలం,విజయవాడలో రెండు ఎకరాల స్థలం కేటాయించి శిక్షణ,ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. చేతివృత్తిదారులకు రుణాలు,యంత్రాలు అందించి ఉపాధి అవకాశాలు పెంచేలా జిల్లా వారీగా చర్యలు చేపడుతున్నట్లు రామకృష్ణ ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ, డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,బీసీ సంక్షేమ అధికారి తేజస్వి, కలెక్టరేట్ ఏవో,సెక్షన్ సూపరింటెండెంటు ,,యుగంధర్ ,నాగార్జున చారి,సుభద్ర, రత్నమాచారి,రమేష్,విద్యార్థులు,వివిధ చేతివృత్తుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భాకరాపేట లో ఘనంగా భక్తులకు అన్నప్రసాదాలు వితరణ

**సిద్ధవటం ప్రజా సీమ**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భాకరాపేటలో భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు, మండలంలోని భాకరాపేట గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయకుని 22వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నాలుగోవ రోజు కీర్తిశేషులు వల్లపోతుల చిన్న వెంకటయ్య, ఎల్లమ్మ ల , కుమారుడు పల్లపోతుల వెంకటరమణ ధర్మపత్ని విజయలక్ష్మి, వారి కుమారులు వెంకటేష్ లోకేష్, అన్నప్రసాదాలు వితరణ చేశారు ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో భాగంగా ప్రతి ఏటా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని శుక్రవారం స్వామి వారి గ్రామోత్సవం సందర్భంగా కోలాటాలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కావున ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# పాపాగ్నినదికి నీళ్లు తెప్పించాలి

## - పండ్ల తోటలకీ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలి

### - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

నియోజకవర్గ పరిధిలోని చక్రాయపేట, వేంపల్లె మండలాల్లో తాగునీటి సమస్య తలెత్తిందని, దీంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వెలిగల్లు రిజర్వాయర్ నుంచి పాపాగ్నినదికి నీళ్లు తెప్పించాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పాపాగ్నినదిలో నీరు ప్రవహించే పరిస్థితి లేదని, నదీ గర్భంలో జలమట్టం కుంచించుకు పోయి ఇన్ఫిల్ట్రేషన్ బావులు ఎండిపోయినట్లు వెల్లడించారు. పశువులకు కూడా నీరు లభించక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో గాలివీడు మండలంలోని వెలిగల్లు రిజర్వాయర్ ద్వారా పాపాగ్నినదికి కొంత నీటిని దిగువకు విడుదల చేయాలని కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించి సత్వరమే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే రాయలసీమతో పాటు అనేక ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం వల్ల భూగర్భ జలమట్టం అడుగంటి పోయి, బోర్లు ఎండిపోయి, మామిడి, చీని తదితర పండ్ల తోటలు ఎండిపోతున్నాయని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగం రామకృష్ణారెడ్డి, సుబ్రమణ్యం, ధ్రువకుమార్ రెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.



# రాజంపేటలో వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ నవీన్ కుమార్:

## సమస్యల పరిష్కారానికి హామీ

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపాల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలకు, ఉత్సవాల నిర్వహణకు ఆర్థిక సాయం (చందాలు) అందజేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా డాక్టర్ నవీన్ కుమార్ స్థానిక ప్రజలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతుల కొరత గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు తదితర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. పట్టణ అభివృద్ధికి ఆటంకంగా మారిన ప్రధాన సమస్యలను త్వరలోనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్ నవీన్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు!

**పుంగనూరు ప్రజాసీమ :**

పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు బిజెపి పట్టణ అధ్యక్షుడు జగదీష్ రాజు ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా గురువారం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి బాణసంచా కాల్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకుడు మోడీజీ కలియుగ వెంకటేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టీవీఎస్ ప్రసాద్ పెద్దమఠం బాబు చంద్రశేఖర్ రాజు రమేష్ అరవపల్లి వెంకటరెడ్డి సుబ్రమణ్యం జంగాలమ్మ మహేష్ నిరంజన్ రాజు సత్య ఏబీవీపీ రెడ్డి దివాకర్ రాజా జెట్టి లాయర్ ప్రసాద్ శ్రీనివాసులు శివయ్య అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.







# ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు!

**పుంగనూరు ప్రజాసీమ :**

పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు బిజెపి పట్టణ అధ్యక్షుడు జగదీష్ రాజు ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా గురువారం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి బాణసంచా కాల్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకుడు మోడీజీ కలియుగ వెంకటేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టీవీఎస్ ప్రసాద్ పెద్దమఠం బాబు చంద్రశేఖర్ రాజు రమేష్ అరవపల్లి వెంకటరెడ్డి సుబ్రమణ్యం జంగాలమ్మ మహేష్ నిరంజన్ రాజు సత్య ఏబీవీపీ రెడ్డి దివాకర్ రాజా జెట్టి లాయర్ ప్రసాద్ శ్రీనివాసులు శివయ్య అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.




# ఆపన్నులకు అండగా డాక్టర్ నవీన్ కుమార్: ఇద్దరు బాధితులకు ఆర్థిక సాయం, చికిత్సకు భరోసా

**రాజంపేట (ప్రజా సీమ):**

ఆపదలో ఉన్న పేదలకు వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టణానికి చెందిన ఇద్దరు బాధితులకు ఆయన అండగా నిలిచారు.రాజంపేట మన్నూరు ప్రాంతానికి చెందిన దస్తగిరి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించేవారు. అయితే ఆకస్మికంగా పెరాలసిస్ బారిన పడటంతో ఆయన మంచానికే పరిమితమయ్యారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురై, జీవనోపాధి కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ నవీన్ కుమార్, వారిని పరామర్శించి కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటామని భరోసా ఇస్తూ తక్షణ ఆర్థిక సాయం అందించారు. అలాగే, పట్టణంలోని ఎర్రబెల్లి ప్రాంతానికి చెందిన ఫాతిమా అనే మహిళ తీవ్ర కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. డయాలసిస్ చేయించుకోవడానికి ప్రతీసారి కడపకు వెళ్లాల్సి రావడంతో ప్రయాణ ఖర్చులు, వైద్య చికిత్స భారం ఆమె కుటుంబానికి మోయలేని భారంగా మారింది. ఈ పరిస్థితిని గ్రహించిన డాక్టర్ నవీన్ కుమార్ బాధితురాలికి కొంత మొత్తంలో ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా, ఆమెకు రాజంపేటలోనే డయాలసిస్ జరిగేలా ఏర్పాట్లు చేయించి, భవిష్యత్తులోనూ ఎలాంటి కష్టం వచ్చినా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.కష్టాల్లో ఉన్న తమను గుర్తించి అండగా నిలిచిన డాక్టర్ నవీన్ కుమార్‌కు బాధితులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.





# అర్హులందరికీ ఎన్టీఆర్ పెన్షన్ కల్పిస్తాం

## - పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - టిడిపి మండల ఇంచార్జీ రఘునాథ్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ని కల్పిస్తామని టిడిపి వేంపల్లె మండల ఇంచార్జీ రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. గురువారం స్థానిక రెడ్డయ్య కాలనీలో తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో పూర్తిగా మంచానికే పరిమితమై ఉన్న ఓ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆరాతీసి, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేశారు. వైద్యుల సర్టిఫికేషన్ ఆధారంగా డిఎంహెచ్ఓ పెన్షన్ ని కల్పిస్తామని ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేదవాడికి అండగా నిలవడమే తమ ధ్యేయమని రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరబద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, నాయకులు మొండోడు గౌస్, మహమ్మద్, జనసేన నేత దాసరి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పుట్టినరోజు వేళ వెలుగు సంస్థలో ఉచిత ఆయుర్వేద శిబిరం

## - హాజరైన ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగజ్యోతి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా గురువారం గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ డిపార్ట్మెంట్ అఫ్ ఆయుష్ శాఖ డైరెక్టర్ రోనంకి గోపాలక్రిష్ణ ఆదేశాల మేరకు అంగళ్లు గవర్నమెంట్ అఫ్ ఆయుర్వేద డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగజ్యోతి,భాగ్యలక్ష్మిలు వెలుగు సంస్థకు విచ్చేసి వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద శిబిరం ఏర్పాటు చేసి,దివ్యాంగులకు ఆయుర్వేద మందుల ఉపయోగాలను,తగిన సూచనలను తెలియజేసి ఉచిత ఆయుర్వేద మందులను అందజేశారు.ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ డిపార్ట్మెంట్ అఫ్ ఆయుష్ శాఖ మరియు అంగళ్ళు గవర్నమెంట్ అఫ్ ఆయుర్వేద డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగజ్యోతి మా సంస్థకు విచ్చేసి ఉచితంగా దివ్యాంగులకు మరియు వృద్దులకు ఆయుర్వేదిక్ మందులను అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగజ్యోతి,భాగ్యలక్ష్మి,యం.ఉదయ్ మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సోషల్ వర్కర్ యం.గీత,వార్డెన్ యం.స్వీటీ,నర్స్ యం.శాంతి,వెలుగు సిబ్బంది,దివ్యాంగులు పాల్గొన్నారు.




# పీలేరు డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా కిల్లా విజయ్‌కుమార్ ఎన్నిక

**పీలేరు ప్రజాసీమ :**



పీలేరు రెవెన్యూ డివిజన్ స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన కిల్లా విజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కిల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఎస్సీ ,ఎస్టీ కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కిల్లా విజయ్‌కుమార్ తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన పీలేరు రెవెన్యూ డివిజనల్ అధికారికి కృతజ్ఞతలు తెలిపారు.కిల్లా విజయ్‌కుమార్ ఎంపిక పట్ల ఎస్టీ సామాజిక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# వర్షాలు కురావాలని.. గణనాథునికి ప్రత్యేక హోమం

## - మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

**వేంపల్లె ప్రజాసీమ:**

వర్షాలు కురిసి.. రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, గణనాథునికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గురువారం వేంపల్లె పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు కురిసి, ఎటువంటి కరువు కాటాకాలు రాకుండా ఉండేందుకు ప్రత్యేక హోమం చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి ఆది, దివాకర్ రెడ్డి, వాసుదేవరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్‌కు అధికారుల డుమ్మా

## సమస్యలను ఎలా పరిష్కరిస్తారు?

## అధికారుల తీరుపై ఎండీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య ఆగ్రహం



**పీలేరు ప్రజాసీమ :**

ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌కు సంబంధిత మండల స్థాయి అధికారులు హాజరుకాకపోవడంపై ఎండీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులు తమ సమస్యలు చెప్పుకోవడానికి వస్తే.. వాటిని పరిష్కరించాల్సిన అధికారులే సమావేశానికి గైర్హాజరవడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు హాజరుకాకుండా గ్రీవెన్స్ నిర్వహించడం వల్ల ప్రయోజనం ఏమిటని నిలదీశారు.పీలేరు ఆర్డీవో పర్యవేక్షణలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, కుల ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు చెందిన అధికారులు అందుబాటులో ఉంటే సమస్యలను అక్కడికక్కడే పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇకపై నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్‌లకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 53 సెంట్ల ప్రభుత్వ భూమిని కాపాడాలి పీలేరు మండలం గూడరేవుపల్లి పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 200/3లో 53 సెంట్ల ప్రభుత్వ భూమిని ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉన్న సమయంలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి కేటాయించినట్లు చంద్రయ్య తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి వెంచర్లు వేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. అంబేద్కర్ భవనం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. పీలేరు ఆర్డీవో ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సర్వే నంబర్ 200/3లోని 53 సెంట్ల భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవాలను నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. భూమి ప్రభుత్వానికి చెందినదిగా, అంబేద్కర్ భవనం కోసం కేటాయించినదిగా నిర్ధారణ అయితే ఆక్రమణలను తొలగించి భూమిని పరిరక్షించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధితులకు సత్వర న్యాయం అందించాలని ముల్లంగి చంద్రయ్య డిమాండ్ చేశారు.

# ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్‌కు అధికారులు డుమ్మా.. సమస్యలు ఎలా పరిష్కరిస్తారు?

## అధికారుల గైర్హాజరుపై పాలకుంట శ్రీనివాసులు ఆగ్రహం

## "బాధితుల సమస్యలు వినాల్సిన అధికారులే రాకపోతే న్యాయం ఎలా జరుగుతుంది?"



**పీలేరు ప్రజా సీమ:**

ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఆర్డీవో పర్యవేక్షణలో నిర్వహించిన పీలేరు డివిజన్ స్థాయి ప్రత్యేక గ్రీవెన్స్ సమావేశానికి సంబంధిత మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడంపై ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీ బాధితులు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకంతో గ్రీవెన్స్ సమావేశాలకు వస్తుంటే.. వారి సమస్యలను వినాల్సిన సంబంధిత అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ సమావేశాల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల బాధితుల్లో ఆవేదన, అసంతృప్తి పెరుగుతుందని అన్నారు.పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ.. "ఎస్సీ, ఎస్టీల సమస్యలు సాధారణ సమస్యలు కావు. భూ వివాదాలు, దాడులు, వివక్ష, సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి తదితర అంశాలపై బాధితులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ అధికారులను ఆశ్రయిస్తున్నారు. అలాంటి బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ గ్రీవెన్స్ సమావేశానికే అధికారులు హాజరుకాకపోతే బాధితుల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి? వాటికి పరిష్కారం ఎలా లభిస్తుంది?" అని ప్రశ్నించారు.ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ ప్రజల కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సమావేశాలను అధికారులు తేలికగా తీసుకోవడం సరికాదని, ఇకపై ఇలాంటి గైర్హాజరు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి శాఖకు సంబంధించిన సమస్యలు ఆయా శాఖల అధికారుల సమక్షంలోనే పరిశీలించి, అక్కడికక్కడే సాధ్యమైనంత వరకు పరిష్కార మార్గాలను చూపించాలని సూచించారు.గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రతి అర్జీని కేవలం స్వీకరించి పక్కన పెట్టకుండా, సమస్యపై విచారణ జరిపి, బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు సమావేశాలకు హాజరై ప్రజల సమస్యలను వినడం తమ విధుల్లో భాగమని గుర్తుంచుకోవాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడంతో పాటు, అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని పాలకుంట శ్రీనివాసులు హెచ్చరించారు.

# అన్నదానం.. మహాదానం:బాల కృష్ణం నాయుడు

## పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు

**రాజంపేట (ప్రజా సీమ):**

అన్ని దానముల కెల్లా అన్నదానం మహాదానమని గుండాల పల్లెకు చెందిన బాల కృష్ణం నాయుడు అన్నారు. గురువారం రాజంపేట మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి ఆవసాని పల్లెలో వినాయకుని విగ్రహం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుడికి నాలుగు రోజులు పాటు ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవడం చాలా సంతోషమన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 500 మందికి ఆప్యాయంగా పలకరించి భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు రవికుమార్, రమేష్ బాబు, నరసింహ, వెంకటరమణ, రాంబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రాజంపేట అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం: జడ్పిటిసి గడికోట సుబ్బారెడ్డి

**రాజంపేట (ప్రజా సీమ):**

నియోజకవర్గ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని జడ్పిటిసి గడికోట సుబ్బారెడ్డి అన్నారు. గురువారం వారి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో పని చేశామని గుర్తు చేశారు. తమ వ్యక్తిగత కారణాలవల్ల వేరే పార్టీలోకి వెళ్ళామన్నారు. నందలూరు, రాజంపేట మండలాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఇటీవల మూడు రోజుల క్రితం జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో పార్టీ కండువా వేసుకున్నామన్నారు. తమ కుటుంబ సభ్యులు ముందుగా పార్టీలో చేరడానికి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు ను కూడా కలవడం జరిగింది అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్థవంతంగా పనిచేస్తానని తెలిపారు. ఇటీవల టిడిపిలో చేరిన తమను పార్టీ కార్యక్రమాలలో కలుపుకొని వెళ్లాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.



# 77 వేలు పలికిన లడ్డు వేలం పాట

**పుల్లంపేట ప్రజా సీమ న్యూస్:**

పుల్లంపేట మండల పరిధిలోని అనంతంపల్లి గ్రామంలో వినాయక చవితి నాలుగవ రోజు నిమజ్జనం పురస్కరించుకొని భారీ స్థాయిలో లడ్డు వేలం పాట పలకడం జరిగింది. లడ్డు వేలం పాటకు ఆశవహులు ప్రయత్నించగా చివరికి ఈరపరాజు శ్రీనివాసరాజు కుటుంబ సభ్యులకు 77 వేల రూపాయలకు వినాయక లడ్డును క్రైసవం చేసుకోవడం జరిగింది. దేవుని ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని గ్రామస్తులు కొనియాడారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా విగ్రహాలు గురువారం మంగంపేట నందు విగ్రహాన్ని నిమజ్జనం చేయడం జరిగింది. స్థానిక ఎస్సై చిన్న రెడ్డప్ప ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం నిర్వహించారు.



# మదనపల్లె నియోజకవర్గంలో పరవళ్లు తొక్కిన కృష్ణాజలాలు

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## - హర్షం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు,ప్రజలు







**మదనపల్లె (ప్రజా సీమ) :**

వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు చల్లటి కబురు అందింది. హంద్రీ-నీవా కాలువ ద్వారా మదనపల్లి నియోజకవర్గంలోకి కృష్ణా జలాలు ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో గురువారం కోళ్లబైలు పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాటకొండ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో హంద్రీ-నీవా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరు కాగా తెలుగుదేశం పార్టీ,కూటమి నాయకులు శాలువాలు,పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా స్థానిక టిడిపి నేతలతో కలిసి ఎమ్మెల్యే టెంకాయలు కొట్టి కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాలు అనుకున్న స్థాయిలో కురవ లేదన్నారు. ఈ నేపథ్యంలో కృష్ణాజలాలను హంద్రీ-నీవా కాలువ ద్వారా రాయలసీమ జిల్లాలకు తరలించి కరువు నేలను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. కృష్ణాజలాలను చక్కగా సద్వినియోగం చేసుకుంటామని,ఈ జలాలతో చెరువులను పూర్తిస్థాయిలో నింపి వ్యవసాయానికి ,తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. హంద్రీ - నీవా జలాలు మదనపల్లికి తీసుకురావడంలో వివిధ శాఖల అధికారుల కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,కోళ్లబైలు ఇంఛార్జ్ రాటకొండ శ్రీనివాసులు నాయుడు,డి .రమేష్ రెడ్డి,సులోచన ,శ్రీనాథ్, మోహన్ రెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,రాధాకృష్ణ టెక్స్టైల్స్ అధినేత ఉప్పు రామచంద్ర, కంచర్ల మల్లికార్జున నాయుడు, మండిపల్లి మధుసూదన్ రెడ్డి,జోలపాళ్యం దేవేంద్ర, కొప్పల హరినాథ్,కాశీ శ్రీరామ్ వాల్మీకి, ప్రభాకర్ ,పసుపులేటి శ్రీనివాసులు,బండి పవన్ కుమార్,రామిశెట్టి రెడ్డి కేశవ,బాలమాలి శేఖర్,మంజునాథ్,పెద్ద సంఖ్యలో కూటమి నేతలు హాజరయ్యారు.

# రూరల్ పోలింగ్ కేంద్రాల మార్పుతో ప్రజలకు ఇబ్బందులు

## - జంగాల శివరాం ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతి

**మదనపల్లె (ప్రజా సీమ) :**



మండల పరిధిలోని చిన్నప్పసముద్రం-2కు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలని కోరుతూ ఎంపీడీవోకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగల్ శివరాం ఆధ్వర్యంలో మదనపల్లి ఎంపీడీవో తాజ్ మస్రూరుకి కూటమి నాయకులు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జంగాల శివరాం మాట్లాడుతూ చిన్నప్పసముద్రం ప్రాంతానికి సంబంధించిన పోలింగ్ కేంద్రాల విషయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో స్థానిక పరిస్థితులను పరిశీలించి,ఓటర్లకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని అధికారులు త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె రూరల్ టీడీపీ అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,మదనపల్లె జనసేన రూరల్ అధ్యక్షులు రోనూరు బాబు,ఏఎంసి డైరెక్టర్ మునిరాజు,లక్ష్మీపతి,నరసింహులు,సిటీఎం స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# భాజపా రాష్ట్ర అధ్యక్షుడితో జి.శంకర్ యాదవ్ ఆత్మీయ కలయిక

## - తంబళ్లపల్లి టిడిపి కార్యాలయంలో ప్రధాని పుట్టినరోజు వేడుకలు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలో గురువారం బీజేపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పర్యటించారు.ఈ నేపథ్యంలో తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆహ్వానం మేరకు ఆయన పార్టీ కార్యాలయానికి విచ్చేశారు.ఇందులో భాగంగా పీవీఎన్ మాధవ్ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఇరువురి నేతలు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కాసేపు చర్చించుకున్నారు.అనంతరం నవభారత నిర్మాత,భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను కూటమి నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎన్.సేతు కుమార్తె విజయభారతి విద్యాసంస్థ ప్రిన్సిపాల్ నిశ్చిత సేతు కేక్ కట్ చేయగా ప్రధానమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ పాలనలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి భారతదేశాన్ని ప్రపంచ పటంలో అగ్రపథాన నిలిపారని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని పూర్తి సహకారం అందిస్తున్నారని,కూటమి పాలనలో ఏపీ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి అగ్రనేత చల్లపల్లె నరసింహా రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎన్.సేతు,యల్లంపల్లి ప్రశాంత్,జిల్లా అధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డి,జిల్లా కార్యదర్శి బర్నేపల్లి రవికుమార్,పిల్లస్వామి నాయక్,టిడిపి నాయకులు జిట్టా వెంకటరమణ,టి.సుదర్శన్ రెడ్డి,సాగర్ కుమార్,మహదేవ తదితరులు పాల్గొన్నారు.





# మదనపల్లెలో అట్టహాసంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

## - హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

## - ఘనంగా సన్మానించిన పచ్చిపాల తులసి రామకృష్ణ దంపతులు





మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లెలో విశ్వకర్మ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ హాజరయ్యారు .అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.విశ్వకర్మ జయంతి వేడుకలతోపాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా స్థానిక వరాల ఆంజనేయ స్వామి ఆలయంలో మహా మృత్యుంజయ హోమం నిర్వహించి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.అనంతరం అక్కడి నుండి ప్రదర్శనగా చిత్తూరు బస్టాండ్ నందు గల బొంతల వారి సత్రంలో ఏర్పాటు చేసిన సభాస్థలికి చేరు కున్నారు.ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి,మోదీ జన్మదినం ఒకే రోజు కావడశీ దైవసంకల్పమ న్నారు.భారతదేశం అభివృద్ధిలో పరుగులు పెడుతున్నదన్నారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రాత్రి 7 గంటలకు దేశప్రజలు అందరూ ఆశీర్వాద దీపాలు వెలిగించి మోడీకి ఆశీర్వాదాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిలు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి మాధవ్ ని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగోతు రమేష్ నాయుడు,యల్లంపల్లి ప్రశాంత్,డాక్టర్ ఎన్.సేతు,ఎన్.వి రమణారెడ్డి ,బర్నేపల్లి రవికుమార్, పిల్లస్వామి నాయక్,భువనేశ్వరి సత్య,భోజనపు వెంకటనారాయణ,వరదా రెడ్డి నారద రెడ్డి,జర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# టమోటా మార్కెట్ యార్డ్ తరలింపునకు ఏకగ్రీవ తీర్మానం

## - ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ వెల్లడి

## - ట్రేడర్ల సమావేశానికి హజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా





మదనపల్లె (ప్రజా సీమ) :

టమోటా మార్కెట్ యార్డులో గురువారం ఏఎంసి చైర్మన్ జంగాల శివరాం అధ్యక్షతన ట్రేడర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ఏఎంసి డైరెక్టర్లు,ఎడి త్యాగరాజు,మార్కెట్ యార్డు సెక్రటరీ తులసీరామ్,అసిస్టెంట్ సెక్రటరీ అభిలాష్,మదనపల్లె హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.ఏ మస్తాన్,ట్రేడర్స్ యూనియన్ అధ్యక్షులు సురేంద్ర,పెద్దలు జయరాం రెడ్డి,ముసలికుంట నాగయ్య,బాషా,బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో మదనపల్లి టమోటా మార్కెట్ యార్డును బైపాస్ రోడ్డుకు షిఫ్ట్ చేసేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఆసియాలోనే అతిపెద్ద టమోటా మార్కెట్ యార్డుగా మదనపల్లి మార్కెట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నందున,కొత్త మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.మార్కెట్ యార్డు షిఫ్టింగ్,నిర్మాణ ప్రక్రియలో రైతులు,మండి యాజమాన్యాలు,ట్రేడర్లు,హమాలీ కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రైతులకు సరైన పేమెంట్ అందిస్తున్న మండి యాజమాన్యాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా మండీల కేటాయింపులో చర్యలు తీసుకుంటామని తెలిపారు.మార్కెట్ అభివృద్ధితోపాటు రైతుల ప్రయోజనాలు,ట్రేడర్ల సౌకర్యాలు,హమాలీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అందరికీ అనుకూలంగా కొత్త టమోటా మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తామని సమావేశంలో పేర్కొన్నారు.మార్కెట్ యార్డు షిఫ్టింగ్‌కు సహకరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా,అధికారులు,ఏఎంసి డైరెక్టర్లు,ట్రేడర్లు,హమాలీ కార్మికులు,మండి యాజమాన్యాలు మరియు ఇతర పెద్దలకు ఏఎంసి చైర్మన్ జంగాల శివరాం ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# నేడు ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం

(ప్రజా సీమ) :

ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబరు 18న నిర్వహించబడుతుంది. నీరు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం జరుపబడుతుంది.2003లో అమెరికా యొక్క క్లీన్ వాటర్ ఫౌండేషన్ (ఎసిడబ్ల్యుఎఫ్) ప్రపంచ విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. దేశాలలోని నీటి వనరులను పునరుద్ధరించడానికి, రక్షించడానికి 1972, అక్టోబరు 18న యునైటెడ్ స్టేట్స్ దేశంలో ప్రవేశపెట్టిన పరిశుభ్ర నీటి చట్టం వార్షికోత్సవానికి గుర్తుగా ఒక నెలరోజుల ముందుగా సెప్టెంబరు 18న ఈ దినోత్సవం జరపాలని నిర్ణయించారు. 2006లో ఈ కార్యక్రమ సమన్వయం నీటి పర్యావరణ సమాఖ్య, అంతర్జాతీయ నీటి సంఘాలకు... ఆ తరువాత 2015, జనవరిలో ఎర్త్ ఎకో ఇంటర్నేషనల్‌కు అప్పగించబడింది. స్థానికంగా ఉన్న నీటి వనరులపై ప్రాథమిక పర్యవేక్షణను నిర్వహించేవిధంగా పౌరులను చైతన్యపరచడం,ప్రపంచవ్యాప్తంగా ఉన్న నీటి వనరులను పరిరక్షించడంలో ప్రజలకు అవగాహన పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశం.




# నేడు స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న డాక్టర్ భగవాన్ దాస్ వర్ధంతి

(ప్రజా సీమ) :

భగవాన్ దాస్ గొప్ప భారతీయ తత్వవేత్త. కొంతకాలము ఈయన అవిభాజిత భారతదేశము యొక్క కేంద్ర శాసనసభలో పనిచేశాడు. ఈయన హిందుస్తానీ సాంస్కృతిక సమాజముతో అనుబంధితుడై ఎ ఉన్నత చదువులకోసము ఉద్యోగాన్ని వదిలాడు. ఈయన అనీ బిసెంట్తో కలిసి కేంద్ర హిందూ కళాశాల స్థాపించాడు. ఇది ఆ తర్వాత కాలములో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయము అయింది. దాస్ ఆ తరువాత జాతీయ విశ్వవిద్యాలయమైన కాశీ విద్యాపీఠమును స్థాపించి ప్రాధానోపాధ్యాయునిగా పనిచేశాడు. భగవాన్ దాస్ సంస్కృత పండితుడు. ఈయన సంస్కృతము, హిందీ బాషలలో దాదాపు 30 పుస్తకాలు రచించాడు. భగవాన్ దాస్ కు భారత ప్రభుత్వము 1955 లో భారత రత్న పురస్కారము ప్రధానము చేసింది.

# నేడు తెలుగు మాధ్యమాల దినోత్సవం

## - తెలుగు భాషా పండితుడు, సంపాదకుడు తాపీ ధర్మారావు జయంతి

(ప్రజా సీమ) :

తెలుగు మాధ్యమాల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబరు 19న నిర్వహిస్తారు.తెలుగు మాధ్యమాలలో వాడుక భాషను విజయవంతంగా ప్రవేశపెట్టిన తెలుగు భాషా పండితుడు,సంపాదకుడు తాపీ ధర్మారావు గుర్తుగా ఆయన జన్మదినం రోజున ఈ దినోత్సవాన్ని జరుపబడుతుంది.ధర్మారావు 1887 సంవత్సరంలో సెప్టెంబర్ 19న ప్రస్తుతం ఒరిస్సాలో ఉన్న బెర్హంపూరు (బరంపురం) జన్మించాడు.ఈయనను చిన్నప్పుడు ఢిల్లీరావు ని కూడా పిలిచేవారు. ఈయన ప్రాథమిక విద్యను విజయనగరం రిప్పన్ స్కూల్లో చదివారు. చిన్నప్పుడు గణితం బాగా చదివేవాడు. మెట్రిక్యులేషన్ విజయవాడలో, పర్లాకిమిడిలో ఎఫ్.ఏ. వరకు చదువుకొని మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో చేరారు. పర్లాకిమిడిలో చదివే రోజులలో వ్యవహారిక భాషావేత్త అయిన గిడుగు రామ్మూర్తి ఈయనకు గురువు.ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, న్యూ మీడియా, పత్రికలు, రేడియో, టెలివిజన్, ఫెస్ బుక్ మొదలైనవి మాధ్యమాలుగా ఉన్నాయి. దేశంలో మరే భాషలో లేనన్ని వార్తాఛానళ్లు, పత్రికలు తెలుగులో ఉన్నాయి. తెలుగు భాషా పండితుడు, సంపాదకుడు తాపీ ధర్మారావు ప్రజల భాషను గౌరవించి తొలిసారిగా 1936లో 'జనవాణి' పత్రికలో వాడుక భాషను ప్రవేశపెట్టాడు. ఆ తరువాత అనేకమంది సంపాదకులు ఈ విధానాన్ని కొనసాగిస్తూ వచ్చారు. పత్రికారంగంలో లబ్ధప్రతిష్ఠులైన నార్ల వేంకటేశ్వర రావు తాపీ ధర్మారావు శిష్యులు. ఇతని తొలి రచన 1911లో ఆంధ్రులకొక మనవి అనే పేరుతో విలువడింది. పత్రికా నిర్వహణలో ఇతనికి మంచి పేరు ఉంది. కొండెగాడు, సమదర్శిని, జనవాణి, కాగడా మొదలైన పత్రికలు ఇతని ప్రతిభకు నిదర్శనాలు. తాపి ధర్మారావు 1973 మే 8న మరణించారు. తాతాజీ అని పిలి పించుకున్న తాపీ ధర్మారావు హేతువాద భావాలుగల కవి, రచయిత, సంపాదకుడు. దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు, పెళ్లి, దాని పుట్టుపూర్వోత్తరాలు వంటి పుస్తకాలతో హేతువాదులు అనిపించారు. కొత్తపాళీ, పాతపాళి, విజయవిలాసము వంటి సాహిత్య గ్రంథాలు, స్క్రీన్ప్లే, సంభా షణలు రాశారు.తెలుగు సినిమా దర్శకులు తాపీ చాణక్య తాపి ధర్మారావు గారి కుమారుడు. గ్రాంథిక భాషకాకుండా ప్రజలు ఉపయోగించే వాడుక భాషను వివిధ మాధ్యమాలలో



వాడుతూ వారికి అవసరమైన విషయాలను అందించడం ఈ దినోత్సవ లక్ష్యం.వాడుక భాషగా తెలుగు ప్రాము ఖ్యతను తెలుసుకునేలా వివిధ విద్యాసంస్థల్లో అవగాహన శిబిరాలు ఏర్పాటుచేసి, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం,వివిధ మాధ్యమాలలో పనిచేసే పాత్రికేయులను వాడుక భాషలో వార్తలు అందించేలా ఈ రోజు ప్రోత్సహిస్తారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma